# పోలీసుల కళ్ళుగప్పిన కాంతలు

యదార్ధగాథ

## కాలింగ్ బజ్జర్ మ్రోగింది

కొద్దిక్షణాల్లో తలుపులు తెరవబడ్డాయి.

ఎదురుగా చక్కని మక్కలా అందంగా ముద్దబంతి పువ్వులా ఉన్న ఇరవై ఏళ్ళ అమ్మాయి వంక తలుపు తెరిచిన గృహిణి ఎవరన్నట్లు చూసింది.

"మీ క్రింది పోర్షన్‌లో ఉంటున్నాను. నా పేరు సునీత. మా ఆయన లెబరేటరీలో పని చేస్తున్నారు. ఆయన వచ్చేవరకు బోర్ కొడ్తుంటే కాస్సేపు మీతో సరదాగా కాలక్షేపం చేద్దామని వచ్చాను" అని తెలిపింది చక్రల్లాంటి కళ్ళు తిప్పుతూ.

ఆ గృహిణి నవ్వుతూ ఆహ్వానించింది. అదే ఆమె చేసిన పెద్ద తప్పిదం. వారి మధ్య స్నేహం రెండు వారాల్లో చాలా ముదిరి పోయి పర్సనల్ లైఫ్‌తో రహస్యాలు కలిపి చెప్పేసుకున్నారు. ఆ గృహిణికి ముప్పయి ఏళ్ళుంటాయి. ఆమె పేరు రంజని. ఇద్దరు పిల్లల తల్లి, భర్త ప్రభుత్వోద్యోగి పైగా, రెండు చేతులా ఆర్జించే వ్యక్తి.

ఒక రోజు ఉదయం పది గంటలకు సునీత వస్తూనే పోస్టుమాన్ ఇచ్చాడంటూ రెండు ఇన్‌లాండ్ ఉత్తరాలు రంజనికి అందించింది. వాటిని చూసి ఎవరు రాసారా అని పెద్ద ఆసక్తి కనబరచకుండానే విప్పి ఏదో చదవాలి అన్నట్లు మాట్లాడుతూ చదవసాగింది.

ఒక్కసారి అదిరిపడింది.

ఎవరో అపరిచిత వ్యక్తి తనను అనుభవించినట్లుగా తను తొడలపై, పొత్తి కడుపు క్రిందగల పుట్టు మచ్చల వివరాలు. ఉటంకిస్తూ, తన ప్రేమ ఎప్పటికీ సజీవంగా భద్రంగా ఉందని చాలాకాలం తరువాత కోరిక పుట్టి కలవాలని వుత్సాహపడుతున్నట్లు రాసాడు ఆ ప్రభుద్దుడు. ఇంతకీ ఎవరో తనకు తెలియదు. కనీసం ఆ పేరు కూడా విని తను యుండలేదు— ఎవరీ గజేంద్ర కుమార్.

రంజనికి ఎందుకో గుండెల్లో వేగం పెరిగింది. రెండో ఉత్తరం విప్పి చదివింది. నా మనస్సు నా తనువు నీకై పరితపిస్తోంది. నీవు పెళ్ళికి ముందు నాకు అమోఘమైన సుఖాల్ని ఇచ్చి మురిపించావు. మరి నేను వస్తే కాదనవు కదా. మిలట్రీలో చేరి ఇప్పుడే రిలీజ్ అయిన నాకు నీ సాంగత్యం కావాలనిపిస్తోంది. నీ మొగుడుకు అనుమానం రాకుండా మనం కలుద్దాం. నీ ప్రియుడు గజేంద్ర అని ఉంది.

ఆ ఉత్తరాలు సునీతకు అందించింది.

చదివి 'ఎవరీ గజేంద్ర. మీకు ఇతనుతో పరిచయం వుందా?' అని ఆత్రంగా అడిగింది సునీత.

"ఆ పేరు వినలేదు. అతనెవరో కూడా తెలియదు. నాకు పెళ్ళికి ముందు ఎలాంటి పరిచయాలు లేవు కానీ, ఇతడెవడో నా పుట్టుమచ్చల్ని ఖచ్చితంగా రాయగలిగాడు. అదే ఆశ్చర్యంగా ఉంది. ఈ ఉత్తరాలు మా ఆయన చదివితే నమ్మేట్లున్నాయి" అంది కళ్ళ నీళ్ళు త్రిప్పు కుంటూ—

మరో రెండు రోజుల తర్వాత ఒక ఉత్తరం వచ్చింది. ఆత్రంగా రంజని విప్పి చదివింది.

డియర్ రంజా.

ఆదివారం నేను నీ ఫ్లాట్‌కు వస్తున్నాను. నీవు నాకు లభ్యంకాని పక్షంలో నీ ఫ్రెండ్ సునీతను అప్పగించడానికి సిద్ధంగా వుండు. పొందుకై తపిస్తున్నాను. చాలాకాలంగా నిన్ను అనుభవించకుండా వున్నాను. కోరికతో కాగిపోతున్నాను. నీ ప్రియాతి ప్రియమైన గజేంద్ర అని చక్కగా రాయబడి వుంది.

ఈసారి రంజని మరింత తొట్రుపడింది.

"ఎవడు వీడు. ఏమిటీ సాహసం. ఇంతవరకు నన్నే కోరుకుంటూ వస్తూ, ఇప్పుడు అన్నెం పున్నెం ఎరుగని సునీత మీద కూడా వరులు కొన్నాడు. అని శతవిధాల ఆలోచింమకుంది. ఈ ఉత్తరం ఎందుకు కొంత ఊరట కల్గించింది.. తాను ఒక్కతినే అయితే ప్రమాద పరిస్థితిని ఏర్పడేది. తనతో బాటు సునీత ఉండటం వలన ఇద్దరం కలిసి వాడ్ని సాధించి ఆట కట్టించవచ్చు అని దృఢ నిశ్చయానికి వచ్చింది. ఈ విషయాలు భర్తకు తెలియకుండా జాగ్రత్త పడింది.

× × × ×

ఆ రోజు 1982 ఆగస్టు 30వ తేది.

మరో ఉత్తరం అందుకున్నారు రంజని సునీతలు.

వెల్‌కమ్ రెస్టారెంట్‌కు వస్తే మనం కలుద్దాం. ఈసారి తప్పక వస్తాను. ఇంతవరకు వస్తానని రాలేకపోయాను అని గజేంద్ర రాసాడు.

ఇద్దరు కలిసి ఉదయం పదింటికి బయల్దేరి వెళ్లారు. రంజని భర్త ఆఫీసుకు పిల్లలు కాన్వెంటుకు వెళ్ళిపోయారు. సునీతతో ధైర్యంగా వెళ్ళింది, వెల్‌కమ్ రెస్టారెంట్‌లోకి వెళ్ళిన వెంటనే ఒక కవరు బాయ్ ఇచ్చాడు. దానిపై రంజని సునీత అని వుంది. అందులో వీనస్ లాడ్జి 201 రూమ్‌కు రమ్మని ఉంది. రంజని సంశయిస్తుంటే 'పదావాడి సంగతి తేలుద్దాం. నేను వాడ్ని ఏమర్చి మత్తు కలిపేస్తాను. పోలీసులకు పట్టిద్దాం. ఆ రోడ్‌సైడ్ రోమియో అంతు చూద్దామని చెప్పింది.

ఇద్దరూ ఆ లాడ్జి గదిలోకి వెళ్ళారు.

ఎదురుగా విస్కీ త్రాగుతూ నల్లగా దృఢంగా ఉన్న వ్యక్తి కన్పించాడు. నలభై ఏళ్ళుంటాయి. నవ్వుతూ ఆహ్వానించాడు. "రంజా డియర్

యర్నాగుల సుధాకరరావు



కమాన్'' అన్నాడు విలాసంగా.

ఇంతకు ముందు తాను ఆ శాల్తీని చూసి ఎరుగదు. చాలా ఆశ్చర్యపడుతూ రంజని అతనికె దురుగా వెళ్లింది. ఆమెను అందుకోబోయాడు. కొద్దిగా వెనక్కు తగ్గింది. సునీత మరుగ్గా అతనికి దగ్గరగా జరిగి 'మిష్టర్ ఎవర్నువ్? ఏమిటీ న్యూసెన్స్'' అంది కోపంగా.

"అందం అందుకోవడానికి మార్గాలు డియర్. మీ ఇద్దరూ అందగత్తెలే. నాకు మీ అందాన్ని జుర్రుకునే తపన. శక్తి, యుక్తులున్నాయి'' అంటూ సునీతను గట్టిగా రెండు చేతుల్తో బిగించి పెదాలుపై ముద్దెట్టాడు.

సునీత విసురుగా వెనక్కు నెట్టి "నీవంతటి మగసిరి గల మగాడివా. నన్ను తృప్తి పరుచు. నేను నీతో బాటు తాగుతాను. కమాన్'' అంటూ రెచ్చిపోయి తానో గ్లాసు అందుకుని విస్కీ వంపుకుంది.

గజేంద్రతో బాటు రంజని ఆశ్చర్యపోయింది.

గజేంద్ర విలాసంగా నవ్వుతూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి వచ్చాడు. అప్పుడు గజేంద్ర గ్లాసులో మత్తు మందు కలిపింది. కనుసైగలతో రంజనికి "వీడి పని సాఫ్'' అన్నట్టు సైగ వేసింది. గజేంద్ర వచ్చిరాగానే గ్లాసులో విస్కీ గటుగటున త్రాగేసి "నువ్వు కానివ్వు స్టార్ట్ వేద్దాం'' అన్నాడు ఉత్సాహంగా.

ఆ వెంటనే కొద్ది క్షణాల్లో గజేంద్ర వెనక్కు విరుచుకుని పడిపోయాడు.

"రంజని నీవు ఇక్కడ వుండు. నేను పోలీసులకు పిర్యాదు చేసి వస్తాను. నేను బ్యాగ్ తెచ్చుకోలేదు. నీ హ్యాండ్ బ్యాగ్ ఇవ్వు' అని చెప్పి రంజనీ హ్యాండ్‌బ్యాగ్‌తో గదిలోంచి బయటికి వెళ్ళిపోయింది.

రంజని కొంత సాధించాం అని తృప్తిగా ఆ గదిలో క్షణాలు లెక్కించసాగింది. ఒక గంట గడిచింది. సునీత జాడలేదు. మరో గంట భారంగా గడిచింది. ఎందుకో ఆమెకు భయం వేసింది. ఎదురుగా గజేంద్ర చలనం లేకుండా వికృతంగా కళ్ళు తెరచుకుని పడున్నాడు.

గజేంద్ర తీరు చూస్తుంటే మత్తులో కాదు మరణంలో ఉన్నట్టున్నాడు అనిపించి దగ్గరగా వెళ్ళి చూసి గతుక్కుమంది. "వీడు చచ్చాడు. సునీత కలిపింది మత్తు మందు కాదు విషం అని తనలో తానే తర్కించుకుని ఊహించని విధంగా బయటికి వచ్చింది. అప్పటికే పోలీసులు వచ్చి ఆమెను కదలనివ్వకుండా అడ్డుకున్నారు.

"నీ పేరు రంజని కదూ. గదిలో వున్న వ్యక్తిని అదే నీ ప్రియుణ్ని చంపేసావు" అంటూ ఇన్‌స్పెక్టర్ ఆమెను అదుపులోకి తీసుకున్నాడు. అప్పటికే రంజనికి మతిపోయిన పరిస్థితి ఏర్పడింది.

పోలీస్ ఠాణాలో రంజనికి తాను దారుణంగా మోసగింపబడ్డానని తెలిసింది. సునీత పథకం ప్రకారం మోసగించిందని తెలిసి కుమిలి పోయింది. తన హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న ఇంటి తాళాలతో తన ఇంట్లో యాభై వేల రూపాయలు విలువగల బంగారు నగలు కొంత నగదుతో తెలివిగా ఉడాయించి తనపై పోలీసులకు ఫిర్యాదు చేసి పట్టించింది.

సెప్టెంబర్ 3వ తేదీన రంజని పోలీసులు వదిలేసారు. అసలు ముద్దాయి సునీత కోసం గాలింపు తీవ్రతరం చేసారు. రంజనీ భర్త నానా యాతనపడి తన భార్యని విడుదల చేయించాడు. పోలీసులు నీకటి మాటికి రంజనిని ప్రశ్నిస్తూ ఠాణా చుట్టూ త్రిప్పసాగారు.

ఒక ఏడాది పాటు పోలీసులు తమ బాణీలో సునీత కోసం గాలించి చివరికి సి.బి.ఐ.కి అప్పగించేసారు.

1984 జూన్ 2వ తేదీని అహ్మదాబాద్ రోడ్డు యాక్సిడెంట్‌లో తీవ్రగాయాలకు గురయిన ఒక యువతిని పోలీసులు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ఆమె వద్ద దొరికిన సూటుకేసులో విలువగల వస్తువులు హెరాయిన్ మాదక ద్రవ్యాలుతో ఆమెపై గురి ఎక్కువ చేసారు. ఆమె మాట్లాడిన స్థితిలో లేనందున ఆమె ఆరోగ్యం కుదుటపడ్డ వరకు ఓపిక పట్టారు.

ఈలోగా ఆమెపై వార్తలు విని పత్రికల్లో ప్రముఖంగా రావడంతో ఊహించని విధంగా రంజని దృష్టి పడింది. ఆయాక్సిడెంట్ యువతి ఎవరో కాదు సునీత అని ఠాణాలో ఫిర్యాదు చేసింది.

ఆసుపత్రిలో చేరి పదిహేను దినాలు కావస్తున్నా, ఆమె పరిస్థితి ఏ మాత్రం మెరుగుకాలేదు. ఈలోగా ఆమె గజేంద్ర అనే క్రిమినల్ ను చంపిన హంతకిగా పోలీసులు గుర్తించారు. ఆమెపై మరి కొన్ని నేరాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఏ మాత్రం కోలుకున్నా పోలీసులు ఆమెను అరెస్టు చేద్దామని చూస్తూనే వున్నారు. మరింతగా కాపలాలు పటిష్టం చేసారు.

రెండు నెలలు గడిచాయి.

శారీరకంగా కోలుకుంది.

మానసికంగా బాగా షాక్ తిన్నందున ఆమె పూర్తి ఆరోగ్యం చేకూరాలంటే మరికొన్నాళ్ళు ఇలా బెడ్ రెస్టు అవసరమని డాక్టర్స్ చెప్పారు. పోలీసులు పరారీ మాత్రం పటిష్టంగా వుంది. రోజుకు కనీసం రెండు మూడుసార్లు పోలీసు అధికార్లు వస్తూ వెళ్తున్నారు.

ఈ నేపథ్యంలో 1984 జూలై 18వ తేది ఉదయం సునీత బెడ్ మీద నుంచి మాయమయ్యింది. అక్కడ చిన్న కాగితం మీద తాము ప్రాణాలతో దొరకను అని రాసి పెట్టి మరీ మాయమయ్యింది.

ఆమె కోలుకున్నప్పటికి మానసికంగా ఏదో షాక్ తిన్నదానిలా నటించి పోలీసులకు, డాక్టర్స్‌కు ఠోకరాపుచ్చి గుడ్‌బై కొట్టేసింది. ఆమె కోసం ఇప్పటికి వెదుకుతున్నారు పాపం పోలీసులు. ●



## అలవాటు కావాలిగదా!

కేతన్ మెహతాని బొంబాయి పరిశ్రమలో అంతా విమర్శిస్తున్నారు. తన చిత్రం 'మాయామే మేసాబ్'లో భార్యచేత 'ఓ నగ్నసన్నివేశం' నటింపజేసినందు వల్ల ఈ గొడవంతా. అంతే కాదు ఆ సన్నివేశంలో హీరోహీరోయిన్లు ఒకరినొకరు బాగా అర్థం చేసుకుని సన్నివేశం రక్తికట్టే విధంగా నటించాలి కాబట్టి చిత్ర కథానాయకుడు 'షారుక్ ఖాన్'కీ తన భార్యకూ కలిపి హోటల్‌లో మూడు రోజుల పాటు ఓ రూం కూడా బుక్ చేశాడట.

అంతా 'ఔరా' అని ముక్కున వేలేసుకున్నారు.

